

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

ఆదివారం 14 డిసెంబర్ 2025 పేజీలు 8


# నేడే రెండో విడత పల్లెపోరు



## ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్, జిల్లాఎన్నికల అధికారి ఇలా త్రిపాఠి

**నల్గొండ జిల్లా బ్యూరో / మిర్యాలగూడ, మేజర్ న్యూస్:**

రెండవవిడతగ్రామపంచాయతీ ఎన్నికలనుపూర్తిపారదర్శకంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్, జిల్లాఎన్నికల అధికారి ఇలా త్రిపాఠిఅన్నారు.ఆదివారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని10మండలాలలో నిర్వహించనున్న రెండవవిడతగ్రామపంచాయతీ ఎన్నికలను పురస్కరించుకొని శనివారం మాడుగులపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ ,స్వీకరణ( డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్) కేంద్రాన్ని ఆమె తనిఖీ చేసి ఎన్నికల సామాగ్రి పంపిణీకి చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందఠరే గా స్టేజ్- 2 ఎన్నికల అధికారు లతో ఆమె మాట్లాడారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఫోలింగ్ తో పాటు ,ఓట్ల లెక్కిం పును పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని, ఎన్నికల సందఠరేగా ఎలాంటి వివాదాలకు, నిర్లక్ష్యానికి తావివ్వవద్దని ఆమె పోలింగ్, కౌంటింగ్ అధికారులు, సిబ్బందితో అన్నారు. ముఖ్యంగా పోలైన బ్యాలెట్ ల భద్రత, బాధ్యత పూర్తిగా స్టేజ్ - 2 రిటర్నింగ్ ఆఫీసర్ పై ఉందని ఆమె అన్నారు. ఈ సందఠరే గా జిల్లా కలెక్టర్ కౌంటింగ్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను,రీ కౌంటింగ్ ప్రక్రియను అడిగితెలుసుకున్నారు. రీకౌంటింగ్, ఇతరవిషయాలపై పలుసూచనలు చేశారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన సమయానికి కౌంటింగ్ ను ప్రారంభించాలని, ఫలితాల వెల్లడికి జాప్యం చేయవద్దని, ఎవరి అనుమతి కోసం ఆగవద్దని , ఎన్నికల నిబంధనల ప్రకారం ఫలితాలను వెల్లడి చేయాలన్నారు. పోలింగ్ సిబ్బంది,కౌంటింగ్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పనిచేయాలని, ఏ ఒక్క వ్యక్తికి అనుకూలంగా, లేదా పార్టీకి అనుకూలంగా ఉండకూడదని, ఎవరైనా తప్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. ఆదివారం ఎన్నికలు జరగనున్న 10 మండలాలలోని 250 పోలింగ్ కేంద్రాలలో కషన్లలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని చెప్పారు. స్టేజి-2 ఆర్ వో లు కౌంటింగ్ పూర్తి అయిన తర్వాత పోలైన బ్యాలెట్ పత్రాలను భద్రపరిచే బాధ్యత వారిదేనని, దగ్గరలోని ఎస్టీవోలో జమ చేసే వరకు వారే భాధ్యత వహించాలని తెలిపారు. సుమారు 5000 మంది సిబ్బంది సేవలను (మిగతా వార్త 2వ పేజీలో)

### రెండవ విడత పంచాయితీ ఎన్నికలకు

# అన్ని ఏర్పాట్లు చేసాం

### జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్

### కోదాడ,నడిగూడెం, అనంతగిరి మండలంలో ఏర్పాట్లు పరిశీలన



**కోదాడ, మేజర్ న్యూస్:** సూర్యాపేట జిల్లాలో రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవార్ తెలిపారు . శనివారం కలెక్టర్ నడిగూడెం, కోదాడ, అనంతగిరి మండలాలకు సంబంధించిన డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పరిశీలించారు అనంతరం ఆయా డి ఆర్ సి కేంద్రాలలో కలెక్టర్ మాట్లాడుతూ నడిగూడెం మండలంలో 16 గ్రామపంచాయతీలకు గాను 1 గ్రామపంచాయతీ ఏకగ్రీవం అయినదని, మిగతా 15 గ్రామ పంచాయతీల పోలింగ్ కొరకు 136 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనైనదని, కోదాడ మండలంలో 16 గ్రామ పంచాయతీలకు గాను 2 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయినవని, మిగతా 14 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని ఇందు కొరకు 138 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడినవని, అలాగే అనంతగిరి మండలంలో 20 గ్రామ పంచాయతీలకు గాను 3 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం అయినవని, మిగతా 17 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు (మిగతా వార్త 2వ పేజీలో)

# నేడు జరిగే రెండో విడత పోలింగ్‌ను సమర్ధవంతంగా నిర్వహించాలి

## పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్:**

గ్రామ పంచాయతి ఎన్నికల్లో భాగంగా రెండవ విడత ఎన్నికలు జరగనున్న భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో దివ్యబాల పాఠశాల వలిగొండ మండలం కేంద్రంలో పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను శనివారం జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్. హనుమంతరావు పరిశీలించి ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ మాటాడుతూ ఎన్నికల డ్యూటీ లు వేసిన అధికారులందరూ వచ్చారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. హాజరు కాని వారిపై క్రమ శిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ సిబ్బంది అందరూ పోలింగ్ సామగ్రి అయిన బ్యాలెట్ బాక్స్ లు సులభంగా ఓపెన్ అవుతున్నాయ లేదా చూసుకోవాలన్నారు.మీ గ్రామ



పంచాయతీ కి సంబంధించిన బ్యాలెట్ పేపర్లు స్వస్తి గుర్తు స్టాంపు,ఫారం -9 వచ్చాయా అని చెక్ చేసుకోవాలన్నారు.ముందుగా ఓటర్ లిస్ట్ ఇక్కడే క్షుణ్ణంగా పరిశీలించి పోలింగ్ కేంద్రాలకు తీసుకెళ్లాలన్నారు పోలింగ్ కేంద్రానికి వెళ్లగానే అన్ని సిద్ధం చేసుకోవాలన్నారు. పోలిం గ్ కేంద్రం బయట గుర్తుల తో పోలీ ఉండే ఫారం-9 అతికించాలని తెలిపారు.ఓటర్ లు అందరూ రెండు బ్యాలెట్ పేపర్లు (మిగతా వార్త 2వ పేజీలో)

# రెండవ విడత ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదు.**

**ఊరేగింపులు, ర్యాలీలకు అనుమతి లేదు**

**ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**దామరచర్ల లోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పి**



**నల్గొండ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

జిల్లాలో రెండవ విడత ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లాయస్పి శరత్చంద్రపవార్ అన్నారు. దామరచర్ల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ భద్రత ఏర్పాట్లు జిల్లా ఎస్పి పరిశీలించి మాట్లాడుతూ ఈ నెల 14 ఆదివారం నాడు మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మొత్తం 10 మండలాల్లోని 282 గ్రామ పంచాయితీలలో 2418 పోలింగ్ కేంద్రాలలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి ఎన్నికలను ప్రశాంత వాతారణంలో నిర్వహించేదుకు ప్రతి మండలానికి సూమరు 200 చొప్పున 2000 మంది పోలీస్ సిబ్బందితో ప్రతి మండలానికి ఒక డియస్పి స్థాయి అధికారి పర్యవేక్షణలో రూట్ లుగా విభజించి ఎలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే అక్కడికి చేరుకునుని పరిష్కరించుటకు సీఐ,ఎస్.ఐ స్థాయి అధికారుల ఆధ్వర్యంలో స్ట్రైకింగ్ ఫోర్స్,స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి అన్ని రకాల భద్రత ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ వివరించారు.ఎన్నికల రోజు పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు

# వైభవంగా శ్రీలక్ష్మి నరసింహ స్వామి నిత్య కళ్యాణం

**యాదగిరి కొండ, మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి సన్నిధిలో వారాంతపు సెలవులు రావటంతో యాదాద్రి ఆలయ సన్నిధిలో భక్తులరద్దీ పెరిగింది.వేకువ జామున ఉదయాన్నే స్వామివారి దర్శనానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఆలయానికి భక్తుల రద్దీ పెరగడంతో స్వామి వారి ధర్మ దర్శనం కు 2గంటల సమయం ప్రత్యేక ప్రవేశ దర్శనంకి ఒక గంట సమయంపట్టింది. క్షేత్ర పరిసరాలు భక్తుల సందడి కనిపిస్తుంది. దర్శన క్యూలైన్లు,ఆలయ మాఢ వీధుల్లు,కళ్యాణకట్ట, పుష్కరిణి,కొండపైబస్టాండ్, వ్రత మండపం ఘాట్ రోడ్డు వెంట భక్తులతో కిటకిటలాడాయి. ఆలయంలో స్వామివారి నిత్య కళ్యాణం పర్వంలో సువర? పుష్పార్చన, వేద ఆశీర్వచనం భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. పీవీ సింధు ఒలింపిక్ ఛాంపియన్ వారు కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణ మహోత్సవం లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.



## నేడే రెండో విడత పల్లెపోరు

(మొదటి పేజీ తరువాయి)



2 వ విడత పోలింగ్ లో వినియోగిం చుకుంటున్నామని, వెబ్ కాస్టింగ్ తో పాటు, మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేశామని, జిల్లా ఎస్ పి ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దూరంగా ఉండే పోలింగ్ కేంద్రాలకు ముందు గానే మెటీరియల్ ను పంపించే ఏర్పాటు చేశామని, అంతేకాక పెద్దమండలాలైనదామరచర్ల ,నేరేడుగొమ్ము వంటిమండలాల లో పెద్ద గ్రామపంచాయతీలకు జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షకు నియ మించడం జరిగిందన్నారు, ఆదివారం నాటి పోలింగ్, కౌంటింగ్ లను సరైన సమయంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆమె వెల్లడిం చారు. ఈనెల 14 న 2 వ విడత మిర్యాలగూడ డివిజన్ లోని అడవిదేవుల పల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి,మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర,తిరు మలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాల లోని 2418 పోలింగ్ కేంద్రాల పరిధిలో రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయన్నారు. ఇందుకుగాను 2898 మంది పిఒలు ,3334 మంది ఓపిఒ లను మించడం జరిగిందని ఈ ఎన్నికలను అధికారులు పూర్తి పారదర్శ కంగా వ్యవహరించి సజావుగాపూర్తిచేయాలనిఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ నారా యణ అమిత్ మాలేంపాటి, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, జెడ్పి సీఈవో శ్రీనివాసరావు, స్థానిక తహసిల్దార్ సరోజపావని, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత పంచాయితీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు చేసాం

(మొదటి పేజీ తరువాయి)



నిర్వహించడం జరుగుతుందని ఇందు కొరకు 139 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయబడినవని తెలిపారు. పి ఓలు, ఏపీవోలు పోలింగ్ సామాగ్రిని, బ్యాలెట్ బాక్స్ లను బ్యాలెట్ పేపర్లను జాగ్రత్తగా పరిశీలించి తీసుకోవాలని , బ్యాలెట్ పేపర్లు క్రమ పద్ధతిలో ఉన్నాయా లేదో మరోసారి పరిశీలించుకో వాలని చెప్పారు. సిబ్బంది అందరికీ శిక్షణ ఇవ్వడం జరిగినదని వారికి కేటాయించిన గ్రామపంచాయతీ పోలింగ్ స్టేషన్లకు జోనల్ ఆఫీసర్ తో వెళ్లి పోలింగ్ స్టేషన్ కు చేరుకొని అక్కడ రాత్రి బస చేయాలని, సాయంత్రం సంబం ధిత పోలింగ్ కేంద్రానికి చేరుకోగానే ఆ పోలింగ్ స్టేషన్ ను క్షుణ?ంగా పరిశీ లించి పోలింగ్ కు అనుకూలంగా అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, ఆదివారం ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పోలింగ్ నిర్వహించాలని, .పోలింగ్ కేంద్రాల పరిధిలో శాంతి, భద్రతలకు విఘాతం కలగకుండా చూసు కోవాలని, ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు మండల టీంకు లేదా జిల్లా టీమ్ కు సమాచారంఅందిస్తే అవసరమైన సహాయ సహకారాలు అందిం చడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్ తదుపరి మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టాలని, మధ్యాహ్నం 1 గంట తరువాత ఇంకా ఓటర్లు లైన్ లో ఉంటె వారికి టోకెన్ లు కేటాయించి ఓటు వేయించాలని, ఓట్ల లెక్కింపు సందర్బంగా పెద్ద గ్రామపంచాయతీ లలో ఓటర్లు ఎక్కువ ఉంటే లెక్కింపుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని, కౌంటింగ్ కేంద్రం దూరంగా ఉన్నట్లయితే స్టేజ్ -%××% ఆర్ ఓ లు పోలీస్ ఎస్కార్ట్ తో బ్యాలెట్ బాక్సులు తరలించాలని, కౌంటింగ్ జరుగునప్పుడు పోలింగ్ ఏజెంట్లకు, కౌంటింగ్ టేబుల్ కు మధ్య దూరం పాటించాలని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఓట్ల లెక్కింపు పూర్తయిన పిదప స్టేజ్-%××% రిటర్నింగ్ ఆఫీసర్లు ఫలితాలు వెల్లడించే ముందు జిల్లా ఎన్నికల అధికారి, జనరల్ అబ్జర్వర్ అను మతి తీసుకొని తుది ఫలితాలు ప్రకటించాలని తెలిపారు. ఇట్టి అనుమతి కొరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ప్రత్యేక ఎలక్షన్ సెల్ విభాగం ఏర్పాటు చేయ డం జరిగిందని, ఎలక్షన్ సెల్ లో ఉదయం పోలింగ్ ప్రారంభం నుండి అధికా రులు అందుబాటులో ఉంటారని ఎలక్షన్ సెల్ కు ఫోన్ కాల్ ద్వారా , వాట్సాప్ మెసేజ్ ద్వారా అనుమతి తీసుకొని ఫలితాలు ప్రకటించాలని,ఎలక్షన్ ప్రక్రియ పూర్తయిన పిదప బ్యాలెట్ పోల్ ఓట్లు, వాడని కవర్లు, మెటీరియల్ ఏమైనా ఉన్నట్లయితే జాగ్రత్తగా రిసెప్షన్ కేంద్రంలో అప్పగించాలని, ఎన్నికల సిబ్బంది బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వహించి రెండవ విడత పోలింగ్ ప్రక్రియను విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎలక్షన్ స్పెషల్ ఆఫీసర్లు సతీష్, శ్రీనివాస్ అర్డిఓ సూర్యనారాయణ, ఎంపీడీవోలు మాల్సూర్, ఇషాక్ హుస్సేన్, హరిసింగ్, తహసీల్దార్ లు రామక ృష్ణారెడ్డి, వాజిద్ అలీ, హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ విడత ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)

ఉంటాయని వాటిని పాటించాలని అన్నారు. ప్రజలు పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్లు, ఇంకు బాటిల్లు,పెన్నులు, అగ్గికి సం బం ధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు. ఎలాంటి సమస్యలు ఉన్న డయల్ 100 ద్వారా పోలీసు లకు తెలియజేయాలని కోరారు. ఎన్నికల్లో గెలుపొందిన అభ్యర్థులు ఊరేగింపులకు, ర్యాలీలకు అనుమతి లేదని బాణాసంచా కాల్చడం, డీజేలు ఏర్పాటు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## సిపిఎం పార్టీ సర్పంచ్ అభ్యర్థి గెలిపించాలి



**గరిడేపల్లి, మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం పార్టీ పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థిని గెలిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని రంగాపురం గ్రామాల్లో పోటీ చేస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. నిరంతరం కార్మిక కర్షక సమస్యలపై నిలబడి పోరాటం చేస్తున్న ఎర్రజెండా బిడ్డలు బోయిళ్ళ కవిత నవీన్ . ఈ ఎన్నికల్లో గెలిపించి నీతికి నిజాయితీకి ప్రజలు పట్టం కట్టాలని కోరారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలకు మారుతూ పొద్దుపొడిస్తే ఒక పార్టీ పొద్దుగూకితే మరొక పార్టీ తరఫున పోటీ చేస్తున్న వారు కేవలం ఎన్నికలలో లబ్ధి పొందటానికి మాయమాటలు చెప్పి ఓటర్లను మోసం చేసే ప్రమాదం ఉందని తెలిపారు. అటువంటి వారి మాటలకు మోసపోకుండా సిపి ఎం అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్ర మంలో ఆ పార్టీ మండల ఎస్ కే యాకూబ్ నగేష్ ఆ పార్టీ సీఎం నాయకులు తుమ్మల సైదయ్య మండల కమిటీ సభ్యులు బోయిళ్ళ అర్జున్ గ్రామ కార్యదర్శి మీసాల వెంకన్న ఆ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీర్నెముల మోడల్ పోలింగ్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్



**రామన్నపేట, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండ లం లోని, నీర్నెముల గ్రామంలోని మోడల్ పోలింగ్ స్టేషన్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సందర్శించారు. అక్కడి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, డి.ఆర్.డి.ఏ పిడి జి.సురేష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ పంచాయతీ అధికారి, పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు జరిగే రెండో విడత పోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి)

బ్యాలెట్ బాక్స్ లో వేస్తున్నారా లేదా క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు.పోలింగ్ పూర్తి అయినా పోలింగ్ సామగ్రిని విధిగా రిసెప్షన్ సెంటర్ లో అందజే యాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఏ ఒక్క పేపర్ కూడా వదలకుండా తీసుకొని రావాలన్నారు.పోలీస్ సిబ్బంది పోలింగ్ కేంద్రంలో కి ఓటర్ లు ఫోన్ లు తీసు కు రాకుండా చెక్ చేయాలన్నారు.పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు గుంపులు గా ఉండకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎన్నికల విధులు అధికారులందరూ భాధ్యతతో నిర్వహించి సజావుగా జరిగేలా చూడాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పా టు చేసిన భోజనాన్ని పరిశీలించి స్వయంగా కలెక్టర్ సిబ్బందికి వడ్డించారు. సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ సామాగ్రి ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా పోలీస్ బందోబస్తుతో వెళ్లాలన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## సర్పంచ్,ఉపసర్పంచ్ లను సన్మానించిన పిఎసిఎస్ చైర్మన్

**తిరుమలగిరి, మేజర్ న్యూస్:**



తిరుమలగిరి మండలంలో తాటిపాముల గ్రామంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ బోయపల్లి క్రిష?య్య, ఉపసర్పంచ్ బోనాసి ఎల్లమ్మ లను శనివారం పిఏసిఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు

## డిసిసి అధ్యక్షుడు: పున్న కైలాస్ నేత



**నల్లగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లాలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో 318 గ్రామపంచాయతీలలో 202 మంది కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలుపొందారని,22 మంది అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని,224 మంది కాంగ్రెస్ పార్టీ సర్పంచులు గా వారిని ఆహ్వానిస్తున్నామని నల్గొండ డిసిసి అధ్యక్షుడు పున్న కైలాస నేత అన్నారు. శనివారం నలగొండ పట్టణంలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానిటరింగ్ లో, ఎంపీల,ఎమ్మెల్యేల,ఎమ్మెల్సీల సహకారంతో జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి 70.14 శాతం ఓట్లు వచ్చాయని,బి ఆర్ఎస్ పార్టీకి 23.64 శాతం ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు.గ్రామీణ ఓటర్లుఅభివ ృద్ధికి పట్టం కట్టారని, అభివ ృద్ధి అంటే ఏంటో వారికి తెలుసునని ఈ సందరరేగా ఆయన చెప్పారు.కాళ్లలో కట్టే పెట్టే జగదీశ్ రెడ్డి డబ్బులు పంచే చరిత్ర మీది,ఫోన్ టాపింగ్ లో ఏం తేలిందో ఒక్క సారి గుర్తు చేసుకో,బిఆర్ఎస్ వాళ్లకి ఇంకా బుద్ధి రాలేదన్నారు.మీ హయాంలో పోలీస్ వాహనాలలో డబ్బులు వంచిన చరిత్ర మర్చిపోయావా జగదీష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వాగ్దానాలు,బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అంది స్తున్న చరిత్ర కాంగ్రెస్పార్టీ దాన్నారు. పేదలకు సన్నబియ్యం,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,ఫ్రీ బస్సు, ఉచిత కరెంటు, ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు, రైతులకు 500బోనస్ వంటివి కాంగ్రెస్ పార్టీని అగ్రభాగాన నిలిపాయ అన్నారు. ఈ సంక్షేమమే అభివ ృద్ధికి బాటలు వేస్తూ వేసిందని,రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో బీసీలకు న్యాయం జరిగిందని,ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో 52 శాతంబీసీబిడ్డలు గెలిచారని,ఈగెలుపును రెపరండంగా భావిస్తున్నానని అన్నారు. ప్రభుత్వంపై, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తే ప్రజలు ఒప్పుకోరు అన్నారు.మీ ప్రభుత్వ హయాంలో 10 సంవత్సరాల కాలంలో ఏం సాధించారో చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ పార్టీ సంపూర?ంగా అభివ ృద్ధి చేసిందని,అభివ ృద్ధిపై చర్చకు మేం సిద్ధం మని,మీరు సిద్ధమా.. అని సవాల్ విసిరారు.నల్లగొండ క్లాక్ టవర్ సెంటర్ కు రండి తేల్చుకుందాం అన్నారు.ప్రజలు గమనిస్తున్నారు,మిర్యాలగూడ, దేవరకొండ నియోజకవర్గం మీకు తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు.మీకు ఓటు వేస్తే దండగ అనే నమ్మకానికి మెజారిటీ ప్రజలు వచ్చారని చెప్పారు.ఓడిపోయిన బాధపడకుండా పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తాం.కలిసికట్టుగా పని చేద్దాం అభివ ృద్ధికి సహకరించండి అని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఎస్సీ సెల్ చైర్మన్ బోడ స్వామి,బంటు వెంకన్న, గౌతమ్,నవీన్,గోవింద్,లింగయ్య, యాదగిరి,భద్రయ్య,శ్రీను,ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## అంగిరేకుల గోవర్ధన్ గడపగడప ప్రచారం



**చింతపల్లి, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గోడకొండ్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంగరేకుల. గోవర్ధన్ ప్రచారంలో తనదైన శైలిలో దూసుకు పోతున్నారు. శనివారం గడప గడప తిరిగి ఉంగరం. గుర్తుకు ఓటు వేసి అత ్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివ ృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. పదవి కోసం కాదు గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తానని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే బాలు నా యక్ , ఎంపీ రఘువీరారెడ్డి సహకారంతో గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రా మంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నిస్వార్థంగా సేవ చేస్తారని తెలిపారు. గోడకొండ్ల గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా శనివారంఉదయం కార్యకర్తలు బారి ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ గ్రామ పెద్దలు ,14 మంది వార్డు అభ్యర్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు , వందలాదిమంది మహిళలు తదితరులు ఉన్నారు. అదేవిధంగా గ్రామంలోని వార్డు సభ్యుల కోరిక మేరకు వారికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు.

## ప్రచారంలో దూసుకుపోతున్న జంగిటి విజయలక్ష్మి



**చింతపల్లి, మేజర్ న్యూస్:**మండల పరిధి లోని మదనపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జంగిటి .విజయలక్ష్మి శ్రీనివాస్ ప్రచారంలో తనదైన శైలిలో దూసు కుపోతున్నారు. శనివారం గడప గడప తిరిగి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివ ృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. పదవి కోసం కాదు గ్రామ ప్రజల శ్రేయస్సు కోసం పని చేస్తానని గ్రామాన్ని అభివ ృద్ధి చేయడమే నా ప్రధాన లక్ష్యమని అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ సహకారంతో గ్రామానికి నిధులు తీసుకువచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఒకసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నిస్వార్థంగా సేవ చేస్తారని తెలిపారు. మదనాపురం గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా శనివారం ఉదయం కార్యకర్తలు బారి ర్యాలీ నిర్వహించారు.మాజీ జెడ్పిటిసి జంగిటి. నరసింహ, యూత్ కాంగ్రెస్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు,10 మందివార్డు అభ్యర్థులు, కాంగ్రెస్ కార్యకర్తలు , వందలాదిమంది మహిళలు ఉన్నారు.

## మైనార్టీ కళాశాలల ఆకస్మిక తనిఖీ



**గుర్రంపోడ్, మేజర్ న్యూస్:** గుర్రంపోడ్ మండలం పిట్టలగూడెం గ్రామంలో ఉన్న మైనార్టీ కళాశాలలను ఆర్ఎల్సి శ్రీకాంత్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ తనిఖీలో ఆయనతో పాటు అకాడమిక్ కోఆర్డినేటర్ సురేష్ పాల్గొన్నారు. కళాశాలలో అమలవుతున్న విద్యా విధానం, బోధనా ప్రమాణాలు, విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులు, హాస్టల్ నిర్వహణ తదితర అంశాలను వారు సమగ్రంగా పరిశీలించారు.ఈ సందరరేగా కళాశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ ఫరూక్ అధికారులకు పూర్తి వివరాలు అందించారు. అధ్యాపకులు వేణుగోపాల్, రామకృష్ణ వెంకన్న, అత్తాంజు సమీనా, శ్రీలత, గోవర్ధన్లు బోధనా విధానాలు, విద్యార్థుల ప్రగతి, అకాడమిక్ కార్యక్రమాలపై వివరించారు. అలాగే కళాశాల వార్డెన్ సయ్యద్ సైదులు, శ్రీలతలు హాస్టల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై నివేదిక అందించారు.ఆర్ఎల్సి శ్రీకాంత్ కళాశాల నిర్వహణ తీరుపై సంత ృప్తి వ్యక్తం చేస్తూ, విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేలా అవసరమైన సూచనలు చేశారు. అకస్మాత్తుగా నిర్వహించిన ఈ తనిఖీతో కళాశాల యాజమాన్యం అప్రమత్తమై, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంపై మరింత ద ృష్టి సారించనున్నట్లు తెలిపారు.

## బిఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి



**నేరడుగొమ్ము,మేజర్ న్యూస్:** నేరడుగొమ్ము మండల కేంద్రంలో టిఆర్ఎస్ బల పరిచిన అభ్యర్థి ఆరేకంటి విజయ్ని గెలిపించాలని ప్రచారం నిర్వహిం చారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ పలుస బాలమణి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివ ృద్ధి చేశామని,అదే విధంగా గతంలో మేము గెలిచిన రెండు నెలల్లోనే గ్రామానికి మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచినీరు అందించామని అన్నారు.గ్రామ అభివ ృద్ధిని చూసి మా అభ్యర్థి కత్తెర గుర్తుపై ఓటు వేయాలని గ్రామ ప్రజలను మాజీ సర్పంచ్ పలుస బాలమణి వెంకటయ్య అభ్యర్థించారు. ఈ యొక్క కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆరేకంటి ముత్యాలమ్మ రాములు,మాజీ సర్పంచ్ పలుస బాలమణి వెంకటయ్య,మాజీ పిఏసిఎస్ చైర్మన్ ముక్కమల్ల చిన్న బాలయ్య,టిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,సర్పంచ్ అభ్యర్థి ఆరేకంటి విజయ్,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బీర్ల అయిలయ్య



**మోటకొండూరు, మేజర్ న్యూస్:** యాదాద్రి భువనగిరి జిల్లా మోట కొండూరు మండలంలో మూడవ విడత గ్రామ పంచాయితీ ఎన్నికల సందరరేగా ఆయా కాంగ్రెస్ పార్టీ గ్రామాల సర్పంచులను గెలిపించుకోవాలని లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రచారంలో పాల్గొన్నారు. మోటకొండూరు మండలం లోని ఆరెగూడెం, దిలావర్ పూర్,మాటూరు, అమ్మనా బోలు, తేర్యాల,చామపూర్,చందేపల్లి,చాడ ముత్తిరెడ్డి గూడెం,కొండా పూర్ నాంచారి పేట,గ్రామాల్లో బీర్ల అయిలయ్య ప్రచారం కొనసాగింది.

## సర్పంచ్‌కి పూర్వ విద్యార్థుల ఘన సన్మానం



**తిరుమలగిరి, మేజర్ న్యూస్:** తిరుమలగిరి మండలం బండ్లపల్లి గ్రామానికి చెందిన బర్ల వెంకన్న నూతన సర్పంచ్ గా ఎన్నికైన సందరరేగా శనివారం తన తోటి పూర్వ విద్యార్థులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎట్టెం శ్రీను, మధుసూదన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,పి.మల్లేష్, గౌస్, ఎం.యాదగిరి, చారి,వెంక రెడ్డి మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర అభ్యర్థులుగా తల్లీ-కొడుకు విజయం




**తుంగతుర్తి మేజర్ న్యూస్:** లక్ష్మాపురం గ్రామంలో ఇటీవల జరిగిన తొలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అరుదైన రాజకీయ ఘట్టం చోటుచేసుకుంది. ఒకే ఇంటి నుంచి తల్లీ-కొడుకు స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగి, ఇద్దరూ వార్డు సభ్యులుగా విజయంసాధించడం గ్రామవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సుంకరి భద్రమ్మ కాంగ్రెస్ పార్టీ మద్దతు పొందిన అభ్యర్థిపై 44 ఓట్ల మెజారిటీ తో గెలుపొందగా, ఆమె కుమారుడు సుంకరి లింగయ్య 31 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తల్లీ-కొడుకులు ఇద్దరూ ఒకేసారి ఎన్నికల్లో గెలవడం లక్ష్మాపురం గ్రామచరిత్రలోనే అరుదైనసంఘటనగా గ్రామస్తులు పేర్కొంటున్నారు. వారి విజయం గ్రామంలో హాట్‌టాపిక్‌గా మారగా,ప్రజల విశ్వాసమే తమ గెలుపుకు కారణమని భద్రమ్మ, లింగయ్యలు తెలిపారు. గ్రామాభివ ృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కలిసి పనిచేస్తామని వారు హామీ ఇచ్చారు.

# అధికార పార్టీ బలపర్చిన అభ్యర్థిని గెలిపించండి



**కొండమల్లేపల్లి, మేజర్ న్యూస్:** కొండమల్లేపల్లి మండల పరిధిలో 27 గ్రామ పంచాయతీల కాను ఏడు గ్రామ పంచాయతీలు అధికార పార్టీ బలపరిచిన అభ్య ర్థులే ఏకగ్రీవం కాగా మిగిలిన 20 గ్రామపంచాయతీలలో కూడా అధికార పార్టీ కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని దేవరకొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయని జమున మాధవరెడ్డి ఓటర్లను అభ్య ర్థించారు. శనివారం కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీలో ఒకటో వార్డు, రెండోవార్డు, మూడో వార్డు లలో దేవరకొండ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ ఆలం పల్లి నరసింహ, మాజీ జెడ్పిటిసి పసునూరి సరస్వతమ్మ తో కలిసి మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొండమల్లేపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పసునూరి యుగేం దర్ రెడ్డినీ గెలిపించాలనితనకు కేటాయించిన టీవీ రిమోట్‌గుర్తుపై ఓటు వేయా లని అలాగే కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మొదటి వార్డు అభ్యర్థి బూడిద మల్లేష్ యాదవ్, రెండవ వార్డు అభ్యర్థి ఎలిమినేటి సాయి, మూడో వార్డు అభ్యర్థి ముచ్చర్ల కరుణాకర్ లను గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

## గ్రామ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాల గూడ నియోజవర్గం మాడలపల్లి మండ లం ఇసుక బావిగూడెం సమగ్ర అభివ ృద్ధి కి చిత్తశుద్ధితో పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కల్లూరి అనిత వెం కట్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధా లుగా అభివృద్ధి చేస్తానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నం దున అధికార పార్టీ అభ్యర్థి నైన తనను గెలిపించినట్ల యితే క గ్రామంలో సమగ్ర అభివ ృద్ధి జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ ఎంపీ కుందూరు రఘువీర్ సహకారంతో ప్రత్యేక శ్రద్ధతో అభివ ృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తానని ఈ సందరరేగా తెలియజేశారు.

## లింగంపల్లికి నేడు కేటీఆర్ రాక..



**నూతనకల్, మేజర్ న్యూస్:** ఇటీవల కాంగ్రెస్ కార్యకర్తల చేతిలో హత్యకు గురైన మండల పరిధిలోని లింగంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఉప్పుల మల్లయ్య యాదవ్ కుటుంబాన్ని పరామర్శించడానికి నేడు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ ఆర్ రానున్నట్లు బిఆర్ఎస్‌పార్టీ మండల అధ్య క్షులు మున్న మల్లయ్య యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్‌లు హాజరవు తున్నట్లు వారు తెలిపారు.కావున బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయ కులు భారీ ఎత్తున ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా వారు కోరారు.

## నాడు పతి.. నేడు సతి

## సర్పంచిగా గజ్జల ధనలక్ష్మి ఘనవిజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని పలివెల గ్రామం సర్పంచ్ ఎన్నికల్లో రాజకీయాల్లో అరుదైన ఘట్టం నమోదైంది.మొన్నటి వరకు గ్రామం సర్పంచ్ గా భర్త గజ్జల బాలరాజు ప్రజాసేవ చేయగా అదే కుటుంబం నుంచి నేడు భార్య గజ్జల ధనలక్ష్మి ప్రజల ఆశీర్వాదంతో గ్రామం సర్పంచ్ గా ఘన విజయం సాధించింది. గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవి బీసీ మహిళలకు రిజర్వ్ కావ డంతో మొన్నటి వరకు గ్రామ ప్రజల నమ్మకాన్ని సంపాదించుకుంటూ, అభివ ృద్ధి,సంక్షేమ ప్రధాన అజెండాగా ముందుకు వెళ్ళి సేవలు చేసిన గజ్జల బాల రాజు,తన భార్యను గ్రామసర్పంచిగా గజ్జల ధనలక్ష్మి బరిలో నిలిచి గ్రామ ప్రజల ఆశీర్వాదం కోరారు.గ్రామానికి చేసిన ఆయన చేసిన సేవలు ప్రజలు మరువ కుండా ఆశీర్వదించి, మళ్ళీ అతని భార్య గజ్జల ధనలక్ష్మికి పట్టం కట్టారు. ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ ఇది వ్యక్తిగత విజయం కాదనీ గ్రామ ప్రజల విజయం అన్నారు.నా భర్త అనుభవాన్ని, ప్రజల ఆశలను కలిపి పలివెలను అభివ ృద్ధి దిశగా తీసుకెళ్తాం అని తెలిపారు.పలివెల గ్రామంలో కుటుంబ పరంపరగా ప్రజాసేవ కొనసాగుతుండటంతో రాబోయే రోజుల్లో గ్రామాభివ ృద్ధి మరింత వేగంగా సాగుతుందన్న గ్రామ ప్రజల నుంచి ఆశాభావం వ్యక్తమవుతోంది.ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు నాయకులకు రుణ పడి ఉంటామని గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివ ృద్ధి పథంలో తీసుకువెళ్తానని ఆమె తెలిపారు.

## గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన ఎరుకల యతీశ్వర్ గౌడ్



**ఆత్మకూర్ (యం), మేజర్ న్యూస్:** మండలపరిధిలోని రాఘవపురం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొం దిన ఎరుకల యతీశ్వర్ గౌడ్ నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజ లకు పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రా మానికి సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చానని గ్రామంలో ఉన్న సమస్యలపై నా వంతుగా ప్రభుత్వంతో పోరాడి సమస్యలను పరిష్కరిస్తానని గ్రామానికి బీటీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పలు అభివ ృద్ధి కార్యక్రమాలను గ్రామ ప్రజల సహకారంతో పూర్తిచేస్తాని గ్రామాన్ని అభివ ృద్ధి చేయడమే నా ప్రధాన లక్షణం అని అన్నారు. నన్ను ఆశీర్వ దించి గెలిపించిన గ్రామ ప్రజలకు స్వఛరేదంగా సేవలందిస్తానని తెలిపారు.

## సీత్యాతండ గ్రామపంచాయితీ అభివృద్దే.. లక్ష్యంగా పనిచేస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాల గూడ నియోజకవర్గం మాడ్గులపల్లి మండలంలోని సీత్యతండ గ్రామపంచా యితీ అభివ ృద్దే లక్ష్యంగా పనిచేస్తానని బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రాయరపు ఉమారాణివెంకన్న అన్నారు . శని వారం ఆమె మీడియాతో మాట్లాడుతూ . గ్రామ అభివ ృద్ధి కోసం తన వంతుగా గ్రామంలో నెలకొన్న సమస్యలనుపరి ష్క రిస్తానన్నారు. మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఎమ్మె ల్సీ ఎంసి కోటిరెడ్డి,సహకారంతో గ్రామ పంచాయితీని రంగాలలో అభివృద్ధి చేస్తాన న్నారు. గ్రామపంచాయతీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పట్ల చిత్తశుద్ధితో పనిచేసే గ్రామ సమగ్ర అభివ ృద్ధికి క ృషి చేస్తానని ఆమె అన్నారు. నేడుజిజరిగే ఎన్నికలలో కత్తెరగుర్తుపై ఓటువేసి ఆశీర్వదించాలని ఆమె కోరారు.

## పోతిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్‌గా గెలుపొందిన సత్యనారాయణ



**ఆత్మకూర్ (యం), మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన నాగుల సత్య నారాయణ నా విజయా నికి సహకరించిన గ్రామ ప్రజలకు పార్టీ నాయకులకు కార్యకం ్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికి వంతెననిర్మాణం బిటి రోడ్లు సీసీరోడ్లు అండ ర్ గ్రౌండ్ డ్రైనేజీలు కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు ఇందిరమ్మ ఇండ్లు స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో మంజూరు చేయిస్తానని అంతేకాకుండా గ్రామ అభివృద్ధికోసం ఎల్లవేళలా గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు గ్రామానికి స్వఛరేదంగా సేవ చేస్తారని అన్నారు.

## గ్రామాభివృద్ధి కై ఆశీర్వదించి.. అవకాశం ఇవ్వండి



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** గ్రామ అభివృద్ధి కోసం ఆశీర్వ దించి ఒక్క అవకాశం ఇవ్వాలని మాడ్గులపల్లి మండలం తోపుచర్ల గ్రామ పంచాయతీ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అ భ్యర్థి నన్నేబోయిన పార్వతమ్మ రమేష్ యాదవ్ అన్నారు. శని వారం మీడియాతో ఆమె మాట్లాడుతూ గత పదేళ్ల కెసిఆర్ పాలనలో గ్రామానికి జరిగిన అభివ ృద్ధిని కొనసాగిం చేందుకు గ్రామ ప్రజలకు సేవ చేసేభాగ్యంకలిగించాలని ఆమె కోరారు. ఓటర్లు తనను ఆశీర్వదించిగ్రామపంచాయతీసర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని రంగాలలో అభివ ృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న అభివ ృద్ధి సంక్షేమ పథకాలను అర్హులకు అందించడం తో పాటు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ఆదివారం జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తుపై ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు.

## గ్రామాభివృద్ధికి కృషిచేస్తా



**యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్:** కాచారం గ్రామ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా అనేక రకాల సేవ కార్యక్ర మాలు చేస్తున్నానని నూతనంగా సర్పంచ్ గా ఎన్నికైన కాచారం సర్పంచ్ కొండం ఉపేందర్ రెడ్డి అన్నారు. ఎవరికైనా ఆపద కలి గిన, ఇబ్బందులు, కష్టాల్లో ఉన్న వారిని అన్ని విధాలుగా ఆదుకుం టున్నానని అన్నారు. పేదవారిని ఆదుకోవడంలోతానుఎప్పటికీ ముందుంటున్నానని అన్నారు. తన సేవా కార్యక్రమాలను గుర్తించిన కాచారం గ్రామ ప్రజలు తమను మంచి మెజార్టీ తో సర్పంచిగా గెలిపించారని వీరికి ఎప్పటికీ తాను రుణపడి ఉంటానని అన్నారు. మున్ముందు కూడా గ్రామ సర్పంచ్ గా ఇటు గ్రామాన్ని అభివ ృద్ధి చేయడంతో పాటు, అటు ప్రజలకు అన్ని విధాలుగా సేవలు అందించడంలో ముందు ఉంటానని తెలిపారు.

## గ్రామఅభివృద్దే లక్ష్యంగా పనిచేస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ ని యో జకవర్గం మాడ్గులపల్లి మండలం మండలంలోని సీత్యతండ గ్రామపం చా యితీ అభివ ృద్దే లక్ష్యంగా పనిచేస్తానని కాంగ్రెస్ స ర్పంచ్ అభ్యర్థి మాడుగుల శంకరమ్మ చంద్ర శేఖర్ అన్నారు.శనివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ నిరుపేద కుటుంబం నుం చి వచ్చినతనకు గ్రామపం చాయితీని అభివ ృద్ధిచేయాలనేసంకల్పం ఉందేదని గ్రామపంచాయతీ బీసీ మహిళకు రిజర్వేషన్ రావడంతో మాకు సర్పంచ్ గా పోటీచేసే అవకాశం దొరి కిందన్నారు. గ్రామ అభివృద్ధి కోసం తన వంతుగా గ్రామంలో నెలకొన్న సమ స్యల నుపరిష్కరిస్తానన్నారు . మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ పార్లమెంట్ సభ్యుడు కుందూరు రఘువీర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభి వ ృద్ధి చేస్తానన్నారు. యువకు లు రాజకీయాలలోకి రావాలని గతంలో పదవులు అనుభవించిన వ్యక్తులకు అవకాశంఇవ్వకుండా సేవా ద ృక్పథంతో సర్పంచ్ గా పోటీ చేస్తున్న తనకు ఒకసారి అవకాశం ఇస్తే ప్రభుత్వ నిధులతో పాటు తమ సొంత నిధులతో అభివృద్ధి చేస్తానని ఆదివారం జరిగే ఎన్నికలలో గ్రామ పంచా యతీ ప్రజలు ఉంగరం గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించి ఆదరించాలని కోరారు.

# ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలి

## జిల్లా అదనపు ఎస్పీ రమేష్



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** ఈనెల 14న నిర్వహించనున్న రెండవవిడత గ్రామపంచాయితీ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు విధి నిర్వహణలో ఉన్నటువంటి పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నల్లగొండ జిల్లా అదనపు ఎస్ పి రమేష్ అన్నారు. శనివారం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని మాడుగులపల్లి మండలం తోపుచర్ల తదితర గ్రామాలలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది తో కలిసి ఆయనపర్యటించిమండలంలో ఎన్నికల బందో బస్త్ లో భాగంగా విధులకు హాజరౌతున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.రెండో విడత మాడుగులపల్లి మండల పరిధిలో ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహిస్తున్నపోలీసు సిబ్బంది ఎన్నికల సందరరేగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమన్నారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ విధుల పట్ల ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, అంకితభావం, క్రమశిక్షణతో బాధ్యతలను నిర్వహించాలని ఎ ఎస్ పి స్పష్టం చేశారు. ఎన్నికల విధులు పూర్తయ్యే వరకుకేటాయించినప్రాంతాలను విడిచి వెళ్లవద్దని ఆయన అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలని, అనుమతి లేని , ఓటరు కానీ వ్యక్తులను పోలింగ్ కేంద్రం పరిసరాలలోకి రానివ్వవద్దన్నారు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేసి, ఓటర్లు సెల్ ఫోన్ లు, ఎలక్ట్రానిక్ వస్తులు ఇతరత్రా ఏమైనా తమ వెంట తెస్తున్నారా లేదా అనే దానిపై గట్టినిఘాఉంచాల న్నారు. పోలింగ్ అనంతరం లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి వార్డుల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది దూరంలో కుర్చోబెట్టి, లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులతో పాటు సర్పంచ్ అభ్యర్థులను,అను మతి పొందిన ఎన్నికల ఏజెం ట్లను మాత్రమేలోపలికిఅను మతించేల, అధికారులు ఎన్నికల నిబంధనాలను పాటించాలన్నారు. ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగాఉండాలనిఆయన ఆదేశించారు. ఎన్నికల విధి నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు,ఆకస్మికసమస్యలు ఎదురైతే,వెంటనే ఉన్నత అధికారులద ృష్టికితీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎవరు ఎలాంటి నిర?యాలు తీసుకోవద్దని ఎ ఎస్ పి సూచించారు. రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో క ృషి చేయాలన్నారు.ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి ఎస్ఐ క ృష?య్య, తోపుచర్ల గ్రామ పోలీసు అధికారి సూర్యనారాయణ, గ్రామపంచాయతీ కార్యదర్శి పూసపాటి నరేష్, తోపాటు ఎన్నికల సిబ్బంది, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలి



**చింతపల్లి, మేజర్ న్యూస్:** ఈనెల 17న జరిగే మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంకణాల .వెంకటరెడ్డి అన్నారు. చింతపల్లి మండలంలోని బిఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందరరేగా సాగర్ హైవేపై మాల్ లోని రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ అమలకు సాధ్యం కాని 420 అబద్ధపు హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నమ్మి ఓటేసిన ప్రజలను నట్టేటిలో ముంచిందన్నారు. పదేళ్ల కెసిఆర్ పాలనలో జరిగిన అభివ ృద్ధి సంక్షేమాన్ని కొనసాగించేందుకు బిఆర్ఎస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటేసిగెలిపించాలని ఆయన కోరారు. గోడకొండ్ల సర్పంచ్ అభ్యర్థి మల్లోజు. జగన్ ను బ్యాట్ గుర్తు మీద ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో గోడకొండ సర్పంచ్ అభ్యర్థి మల్లోజు .జగన్ , 14 మంది వార్డు అభ్యర్థులు , గోడకొండ్ల బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏ. నరసింహ,, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యూత్ నాయకులు పులి రాజ్ గౌడ్, మల్లోజు .గోపి, అజీమ్ పాల్గొన్నారు.

## కామ్రేడ్ తొట్ల మల్లమ్మకు ఘన నివాళులు



**నూతనకల్,మేజర్ న్యూస్ః**స్వాతంత్ర్య సమరయోధులు, మాజీ జెడ్పిటిసి కామ్రేడ్ తోట్ల మల్సూర్ సతీమణి సిపిఐ(ఎం) సీనియర్ నాయకురాలు తొట్ల మల్లమ్మ శుక్రవారం అనారోగ్యంతో మ ృతి చెందగా శనివారం సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి, జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డిలు మ ృతురాలి మ ృతదేహం పై పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ కామ్రేడ్ మల్లమ్మ మ ృతి గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీకి తీరని లోటని అన్నారు.నాటి నిజాం సర్కార్ కు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో కామ్రేడ్ భీమిరెడ్డి నరసింహారెడ్డి,మల్లు స్వరాజ్యం లకు అనుచరులుగా పని చేస్తున్న సందరరేలో తన భర్త మల్సూర్ కు తోడుగా అనేక పోరాటాలలో నేనున్నానంటూ భరోసా కల్పించి అనేక పోరాటాలలో ముందుండేదని పేర్కొన్నారు.ఆయన అనేక పోరాటాలలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మొత్తం తిరుగుతున్న సమయంలో కూడా తన కుటుంబ సభ్యులను,తన ఇద్దరు కుమారులను వ్యవసాయ కూలి చేసుకుంటూ తన కుటుంబాన్ని పోషించుకునేదని,భర్త అడుగుజాడల్లో నడుస్తూ కూలిరెట్ల పెంపు కోసం కోలాటం, ఉయ్యాల వంటి పాటలు పాడుకుంటూ మహిళల చైతన్యవంతం చేసేదని గుర్తు చేశారు.ఆమె నాటి మహిళా సంఘం నాయకురాలు అయిన కామ్రేడ్ మల్లు స్వరాజ్యం, సూర్యావతి,మోటూరు ఉదయం లకు సహచరులుగా పనిచేస్తూ అనేక పోరాటాలలో పాల్గొన్నారని పేర్కొన్నారు.రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సారా వ్యతిరేక ఉద్యమంలోను,మహిళల హక్కుల సాధన కోసం అనేక పోరాటాలలో ముందుండేదనీ అన్నారు.గ్రామంలో పార్టీ బలోపేతం కోసం అనునిత్యం క ృషి చేస్తూ నాటినుండి నేటి వరకు జరిగిన ప్రతి ఎన్నికలలో కూడా గెలుపు కోసం తన బాధ్యతగా ఎన్నికల ప్రచారం చేసిందని అన్నారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కూడా తమ ఓటు హక్కు ను వినియోగించుకుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొరిశెట్టి యాదగిరిరావు,జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం,బూర శ్రీనివాస్,మండల కార్యదర్శి కందాల శంకర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ అంజపెల్లి నరసమ్మ లక్ష్మయ్య, గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు,అబ్బగాని బిక్షం, బత్తుల జనార్ధన్ గౌడ్,సిపిఐ(ఎం) మండల కమిటీ,గ్రామ శాఖల కార్యదర్శి సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పదవికోసం కాదు.. సేవ చేయాలన్నదే నా లక్ష్యం



**ఆత్మకూరు (ఎం), మేజర్ న్యూస్ః** మండల పరిధిలోని తూర్పు లింగరాజు పల్లి గ్రామ బిజెపి పార్టీ బలపరిచిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎర్ర సోమిరెడ్డి ఆయన గ్రామా నికి చేసిన సేవా కార్యక్రమాలను చూసి గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలు గెలిపించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూగ్రామానికి గత ఐదు సంవత్సరాల నుండి సామాజిక సేవలు స్వఛరేద కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని పదవి కాదు ముఖ్యం గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు వచ్చానని గ్రామ అభివ ృద్ధికి నా సొంత నిధులతో అభివ ృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తానని అంతేకాకుండా గ్రామానికి కావలసిన నిధులను సిసి రోడ్లను అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కొత్త రేషన్ కార్డులు కొత్త పెన్షన్లు బీటీ రోడ్లు గ్రామ ప్రజల సమస్యల కొరకు కాంగ్రెస్ ప్రభుత్వంతో కొట్లాడి నిధులు తీసుకువచ్చి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు గ్రామ అభివ ృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు యువకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు నాకు ఆశీర్వదించి అవకాశం ఇచ్చినందుకు గ్రామానికి నిస్వార్ధంగా సేవ చేస్తానని అన్నారు.

## గ్రామ ప్రజల మద్దతుతో విజయం సాధిస్తా



**మిర్యాలగూడ, మేజర్ న్యూస్:** కేసీఆర్ పదేళ్లపాలనలో జరిగిన అభివ ృద్ధిని కొనసాగించేందుకు గ్రామ ప్రజల మద్దతుతో ఇసుకబావిగూడెం గ్రామపంచాయతీ బిఆర్ఎస్ అభ్యర్థి గా అఖండ విజయం సాధిస్తానని సర్పంచ్అభ్యర్థి తంగేళ్ల లలిత సీతారాం రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ కత్తెర గుర్తు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు . కాంగ్రెస్ పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి అమలుకు సాధ్యంకానీ 420 హామీ లను ఇచ్చి అధికారంలోకి వచ్చి కనీసం రైతులకు అవసరమైన యూరియాను అందించలేదన్నారు. అంతేకాకుండా మహిళలకు ఇస్తా మన్న నెలకు 2500, కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష 16 రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వకుండా మోసం చేయడమే కాకుండా ఆసరా పెన్షన్ లను పెంచి ఇవ్వకుండా వ ృద్ధులు వితంతువులు వికలాంగులకు మోసం చేశారన్నారు. ఈనెల 14న జరిగే ఎన్ని కలలో కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించా లని ఆమె కోరారు.

## రత్తిపల్లి సర్పంచ్‌గా స్వతంత్ర అభ్యర్థి జిట్టగోని సైదమ్మ ఘన విజయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని రత్తిపల్లి గ్రామం స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా జిట్టగోని సైదమ్మ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బరిలో నిలిచారు. గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ఫలితాలలో తన సమీప ప్రత్యర్థులపై 222 ఓట్ల తేడాతో సర్పంచ్ గా ఘన విజయం సాధించారు. అనంతరం వారు మాట్లాడుతూప్రజలవిశ్వాసంతో సర్పంచ్ గా గెలుపొందడం ఆనందంగా ఉందన్నారు. గ్రామాభివ ృద్ధే ప్రధాన లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు.మౌలిక వసతులు, తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకతకు ప్రాధాన్యం ఇస్తామని హామీ ఇచ్చారు.

## గెలిపించే బాధ్యత మీది.. అభివృద్ధి చేసే బాధ్యత మాది..



**గుండాల, మేజర్ న్యూస్ః** ఈనెల 17న మూడోవిడత జరిగే స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికలను పురస్కరించుకొని సుద్దాల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బడక వెంకన్న గెలుపు కోసం శుక్రవారం సుద్దాలలో బీర్ల ఐలన్న ఆధ్వర్యంలో రోడ్ షో బారి జనసందోహంగా మీటింగ్ జరిగింది.ఈసమావేశానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే బీర్ల ఐలన్న డిసిసిబి అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి ,ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హాజరయ్యారు. తొలుత భారీ జన సమీకరణతో రోడ్ షోగా బయలుదేరి సుద్దాల గ్రామ పంచాయతీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయం దగ్గర ఈ సందరరేగా బీర్ల ఐలన్న మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బడక వెంకన్న బరిలో నిలిచారని గ్రామ ప్రజలు ఆశీర్వదించి ఆదరించి గెలిపించాలని కోరారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న రాకతో కాంగ్రెస్ పార్టీలో ఊపందుకుందని నాయకులు కార్యకర్తలు గ్రామంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు క ృషి చేస్తారని అన్నారు.బ్యాలెట్ పత్రంలో కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. ఎన్నికల్లో కత్తెర గుర్తును గుర్తుంచుకోవాలని అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతానని అన్నారు . వార్డు మెంబర్లు పార్టీ శ్రేణులు స్థానిక ప్రజలతో కలిసి ప్రచారంలో ముందుకు దూసుకెళ్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలు దారుణంగా మారాయి

## ఎన్నికల కమిషన్ పై నమ్మకం పోతుంది.
## మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



**నలగొండ ప్రతినిధి,మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో జరిగిన, జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికలు దారుణంగా మారాయని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు.శనివారం నల్గొండ పట్టణంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నామినేషన్ వేసే బిఆరెస్ అభ్యర్థులను బయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తుంద న్నారు. బిఆరెస్ హయాంలో ఎక్కడ రాజకీయ ఘర్షణలకు తావు లేదని,జిల్లాలో ఇద్దరు మంత్రుల పిఏ లు రోజు పోలీసులకు ఆదేశాలు ఇస్తున్నారని చెప్పారు. పోలీసులు బిఆరెస్ కార్యాలర్తలపై అక్రమ కేసులు పెట్టిస్తున్నారు.సూర్యాపేట జిల్లాలో నాలుగు నియోజక వర్గాల్లో పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా పని చేస్తు న్నారని తెలిపారు.జిల్లాలో హెూమ్ గార్డ్ లు కూడా జిల్లా ఎస్పీ లను లెక్క చేసే పరిస్థితి లేదని,బిఆరెస్ నేతలు గెలిచిన చోట రీ కౌంటింగ్ పేరుతో ఇబ్బందులు పెడుతున్నారని పేర్కొన్నారు.చిన్న కాపర్తి లో బిఆరెస్ కు వేసిన ఓట్లు పోలింగ్ చిట్టీలు డ్రైనేజి లలో ఉన్నాయి.బిఆరెస్ కు గ్రామ స్థాయిలో పటిష్టమైన పట్టు ఉందని,బిఆరెస్ సైన్యం వీరోచిత పోరాటం చేస్తుందని,రాబోయే ఎన్నికల్లో బిఆరెఎస్ అదుతే ఫలితాలు సాధించబోతుందని చెప్పారు.బిఆరెస్ పథకాలు మినహా కాంగ్రెస్ చేసింది ఏమి లేదని,మహిళలను,రైతులను బిఆరెస్ కు దూరం చేసే కుట్రలోభాగంగా అమలుకాని హామీలు కాంగ్రెస్ ఇచ్చిందన్నారు.బిఆరెస్ పాలన లో సంక్షేమ పథకాలు ప్రపంచం దృష్టిని అక్కర్శించాయి.పంటల భీమా, రైతుల సంక్షేమం గాలికి వదిలేశారు.రెండు,మూడో విడత గ్రామ పంచాయితీ లలో మెరుగైన ఫలితాలు సాధిస్తాం అన్నారు.చిన్న కాపర్తి బ్యాలెట్ పేపర్ ల విషయం లో చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈసీ ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే లు,కంచర్ల భూపాల్ రెడ్డి,చిరుమర్తి లింగయ్య,రెగట్టే మల్లిఖార్జున రెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, తండు సైదులు గౌడ్,కొండూరి సత్యనారాయణ, బొజ్జ వెంకన్న, బోనగిరి దేవేందర్,తిప్పర్తి,పల్ రెడ్డి రవీందర్ రెడ్డి,దేప వెంకట్ రెడ్డి,రావుల శ్రీనివాస రెడ్డి,మారగోని గణేష్,గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, జమాల్ ఖాద్రి, ఊటుకూరు సందీప్ రెడ్డి,తండు నర్సింహా గౌడ్,కందుల లక్ష్మయ్య, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## చల్మెడ ఉప సర్పంచ్ గా అవిశెట్టి మల్లేశం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని చల్మెడ గ్రామం ఉప సర్పంచ్ స్థానాన్ని బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంది.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పొత్తులో భాగంగా మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ముఖ్య అనుచరుడు, ప్రజా ఉద్యమ నాయకుడు పగిళ్ల సతీష్ నాయకత్వంలో తన సొంత గ్రామంలో పొత్తులో భాగంగా సిపిఐ సర్పంచ్ అభ్యర్థికి బిఆర్ఎస్ పార్టీ మద్దతు ఇచ్చింది.దీంతో సీపీఐ సర్పంచ్ అభ్యర్థిగా బండమీది యాదయ్య కాంగ్రెస్ పార్టీ బలపర్చిన తన సమీప అభ్యర్థి పై ఘన విజయం సాధించారు. అనంతరం జరిగిన ఉప సర్పంచ్ ఎన్నికలో అవిశెట్టి మల్లేశం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ సర్పంచ్ గెలవడంతో, ఉప సర్పంచ్ స్థానాన్ని కైలాసం చేసుకోవడంతో బిఆర్ఎస్ శ్రేణు లు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీ,ఇది గ్రామ ప్రజల విజయమన్నారు. మరియు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కష్టం ఫలితం అన్నారు. గ్రామ సర్పంచ్ గా బండమీది యాదయ్య, ఉపసర్పంచ్ గా అవిశెట్టి మల్లేష్ ఎన్నిక కావడంతో సిపిఐ, బిఆర్ఎస్ సంబరాలు జరుపుకున్నారు. ఆశీర్వదించి గెలిపించిన గ్రామ ప్రజలకు ప సిపిఐ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసిన వెదిరె మేఘారెడ్డి



**మునుగోడు,మేజర్ న్యూస్:** కొంపెల్లి గ్రామాన్ని ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ నెల 11 న జరిగిన గ్రామ పంచా యతీ సర్పంచ్ ఎన్నికల్లో కొంపల్లి గ్రామాభివృద్ధి కొరకు వెదిరే బ్రదర్స్ ప్యానెల్ ను బరిలో ఉంచారు. ఎన్నికల్లో వెదిరే బ్రదర్స్ ప్యానెల్ గెలుపొందిన సందర్భంగా శనివారం కొంపల్లి గ్రామానికి చెందిన వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరే మేఘారెడ్డి మును గోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ తన నివాసంలో కలిసి పూల బొకే అందజేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెదిరె పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదిరె మేఘారెడ్డి గ్రామాభివృద్ధి కోసం ఎంఎల్ఏ ను సహాయ సహకారాలు అందించాలని కోరారు. వెంటనే స్పందించిన ఎం ఎల్ఏ సాను కూలంగా స్పందించన మీ ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధికి తప్ప కుండా నా సహా య సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చినట్టు మేఘారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.అభివృద్ధికి సహకరిస్తానని హామీఇచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వెదురె మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే సన్మానం



**తుంగతుర్తి, మేజర్ న్యూస్:** తుంగతుర్తి మండల పరిధిలోని అన్నారం గ్రామ సర్పంచిగా విజయం సాధించిన కుంచాల శ్రీనివాస్ రెడ్డి హైదరాబాదులోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా అతనిని కలిసి ఆశీర్వాదములు తీసుకున్నారు. ఈ ఈసందర్భంగా గాదరి కిషోర్శ్రీనివాస్ రెడ్డిని సాలువాతో సన్మానించి స్వీటు తినిపించి అభినందనలు తెలిపినారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా అభివృద్ధిపనుల్లో అంకితభావంతో పనిచేయాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో బి ఆర్ఎస్ నాయకులు దొంగరి శ్రీనివాస్, పోగుల రామకృష్ణారెడ్డి, కుంచాల వీరారెడ్డి, చిత్తలూరి సోమశేఖర్, మట్టిపల్లి వెంకట్, శ్రీనివాసరెడ్డి, శ్రీకాంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పులుకూరి పెద్దలక్ష్మయ్య కు నివాళులు



**అడవిదేవులపల్లి, మేజర్ న్యూస్:** మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో అడవిదేవులపల్లి మండల కేంద్రానికి చెందిన పులుకూరి పెద్దలక్ష్మయ్య ఇటీవలే మృతిచెందారు.శనివారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ హాజరై పులుకూరి పెద్ద లక్ష్మయ్య చిత్రపటానికి పూలు ఉంచి నివాళులు అర్పించారు వారి వెంట మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కొత్త మర్రిరెడ్డి, పద్మశెట్టి కోటేశ్వరరావు, వింజం శ్రీధర్, మాచర్ల నాగరాజు, పులుకూరి పెద్ద లక్ష్మయ్య గారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

## నెమ్మని సర్పంచ్ గా కర్నాటి వెంకన్న గౌడ్



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి, మండలం నెమ్మాని గ్రామ కాంగ్రెస్‌పార్టీ సర్పంచ్ గా కర్నాటి వెంకన్న గౌడ్ నూతనంగా ఎన్నికయ్యారు. బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి ఉయ్యాల సైదులు, రూపని వెంకన్నలపై 3 16ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

## హెూరాహెూరీ ప్రచారాలు



**మోత్కూర్, మేజర్ న్యూస్:** మోత్కూరు మండలంలో గ్రామపంచాయతీ ఎన్నికల గడువు సమీపిస్తుండడంతో అభ్యర్థుల ప్రచారం హెూరాహెూరీ గా కొనసాగుతుంది. వివిధ గ్రామాలలో తమ అభ్యర్థుల గెలుపు లక్ష్యంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థిస్తున్నారు. దాచారం గ్రామంలో కర్నే జ్యోతి వీరేశం తనను గెలిపించినట్లయితే గ్రామానికి రాష్ట్ర ముఖ్యమంత్రి తో పాటు, మంత్రులను, ఎంపీ, ఎమ్మెల్యేను దాచారం తీసుకొచ్చి వరాలు కురిపిస్తానని, అవకాశం ఇస్తే గ్రామాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ఒక్కసారి దీవించి తనని గెలిపించాలని ఆమె గ్రామస్తులను కోరారు.

## కాంగ్రెస్ లో చేరిన కుర్రారం మాజీ సర్పంచ్



**రాజాపేట, మేజర్ న్యూస్:** మండలంలోని కుర్రారం బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ జూకంటి మమత బాలస్వామి శనివారం తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజపేట లో ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు ఇటీవలే నూతనంగా ఎన్నికైన వార్డు సభ్యులు మేడి శ్రీను,ఎర్రగుంట ప్రభాకర్ ,రాపాక మౌనిక కృష?, బీఆర్ఎస్ నాయకులు చిట్యాల బిక్షపతి,పల్లపు వెంకట్ నర్సయ్య, బాల్ద శేఖర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాలస్వామి మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుర్రారం చెరువు మరియు గ్రామ అభివృద్ధికి నిధులు కేటాయించడంతోపాటు, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు,అభివృద్ధిపై ఆకర్షితుడినై కాంగ్రెస్ పార్టీలో చేరానని, ఎమ్మెల్యే ఐలయ్య సూచనల మేరకు గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు నీల నర్సయ్య, బూత్కూర్ నరసింహారెడ్డి,మిల్క్ సొసైటీ చైర్మన్ పెంటపర్తి రాజిరెడ్డి, ఎర్రగుంట సునీల్, మాజీ సర్పంచ్ బాల్ద చంద్రయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ అంజిరెడ్డి,అనిల్, దామోదర్ రెడ్డి,యూత్ అధ్యక్షులు నంద నరేష్,జూకంటి మధు ఉన్నారు.

## నరసమ్మ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సాయం



**నార్కట్ పల్లి,మేజర్ న్యూస్ :** నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని చోలేటి ప్రసాద్ తల్లి నరసమ్మ అకాల మరణం చెందినారు వారికి పూలమాలవేసి అనంతరం వారి కుటుంబ సభ్యులుపరామర్శించి ఐదు వేల రూపాయలుఆర్థికసాయం అందించిన నార్కట్ పల్లి నూతన సర్పంచ్ జేరిపోతులభరత్ గౌడు. ఈకార్యక్రమంలో మేడ బోయిన శ్రీనివాస్, కల్లూరు నాగరాజు, పాల్గొన్నారు.

# సమన్వయంతో ప్రణాళిక ప్రకారం పనిచేయండి

**చివ్వెంల, మేజర్ న్యూస్:** ౦ండో విడత మండల పరిధిలో ఎన్నికలకు సంబంధించి విధులు నిర్వహిస్తున్న పోలీసు సిబ్బందికి చివ్వెంల మండల కేంద్రంలో గల వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ నందు విధుల నిర్వహణపై బ్రీఫింగ్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం నందు జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ హాజరై సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలను కాపాడడంలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలిపినారు. బందోబస్తు విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా, పూర్తి అంకితభావం, క్రమశిక్షణతో తమ బాధ్యతలను నిర్వహించాలని ఎస్పీ స్పష్టం చేశారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్ధతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లోకి రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టం గా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి వార్డు ల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది దూరం కుర్చోబెట్టాలి, లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను, అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే అనుమతించాలి, ఎన్నికల అధికారి సూచనలు పాటించాలి.ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఎన్నికల కోడ్ (ఎంసీసీ) నియమాలను ఖచ్చితంగా పాటిస్తూ, ఎన్నికల ప్రక్రియ




పూర్తి అయ్యేవరకు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో సిబ్బందికి ఏవైనా ఇబ్బందులు లేదా ఆకస్మిక సమస్యలు ఎదురైతే, వాటిని వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని, వ్యక్తిగతంగా ఎలాంటి నిర?యాలు తీసుకోవద్దని ఎస్పీ సూచించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేందుకు సిబ్బంది సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల భద్రత అనేది ఒక సమష్టి బాధ్యత అని, దీనిని విజయవంతం చేయడంలో సిబ్బంది పూర్తి సహాయ సహకారాలు అందించాలని ఎస్పీ కోరారు.ఎస్పి వెంట అదనపు ఎస్పి రవీందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, వెంకటయ్య, రామారావు, స్థానిక ఎస్ఐ, సిబ్బంది ఉన్నారు..

# కమ్యూనిస్టు కోటలో కాంగ్రెస్ జెండా

## 30 సంవత్సరాల తర్వాత హస్తానికి అనుకూలంగా తీర్పు

## మాజీ ఉపసర్పంచ్ కంచర్ల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల జయకేతనం

**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కచలాపురం గ్రామం గత ఎన్నో ఏళ్లుగా కమ్యూనిస్టుల అడ్డాగా గుర్తింపు పొందిన గ్రామం.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో గ్రామం ఎస్సీ జనరల్ కు రిజర్వ్ కావడంతో గత 7 సంవత్సరాలుగా గ్రామ పంచాయతీ వర్కర్ గా పని చేస్తున్న ఏర్పుల మోహన్ బాబు తన పదవికి రాజీనామా చేసి సర్పంచ్ ఎన్నికల బరిలో నిలిచి,కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేశాడు.గురువారం జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో తన సమీప ప్రత్యర్థి పై 2 ఓట్ల తేడాతో జయకేతనం ఎగురవేశాడు.దీంతో రాజకీయ చరిత్ర తిరగబడిందనీ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేయడం మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.దాదాపు 30 సంవత్సరాల తర్వాత కాంగ్రెస్ పార్టీ జెండా గ్రామంలో ఎగరడం గర్వంగా ఉందని కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ ఘన విజయంతో కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది అంటున్నారు. మాజీ ఉప సర్పంచ్ కంచర్ల రవీందర్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమిష్టిగా కృషి చేయడంతో ఈ విజయం సాధ్యమైందనీ కాంగ్రెస్ పార్టీ చెబుతున్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం, గ్రామాభివృద్ధిపై స్పష్టమైన దృష్టి, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వం వల్లే కాంగ్రెస్‌కు ప్రజల మద్దతు లభించిందని పార్టీ నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా తాజా



మాజీ ఉప సర్పంచ్ కంచర్ల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ఇది వ్యక్తిగత విజయం కాదన్నారు. గ్రామ ప్రజలు నమ్మకం ఉంచి ఇచ్చిన బాధ్యత అన్నారు. వారి ఆశలను నెరవేర్చేలా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుంది అని పేర్కొన్నారు.ఈ విజయం రాబోయే రోజుల్లో మండల రాజకీయాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త ఊపు తీసుకువస్తుందని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థినీ ఆశీర్వదించి గెలిపించిన గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నూతన సర్పంచ్ గా ఎన్నికైన ఏర్పుల మోహన్ బాబు మాట్లాడుతూ గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కాంగ్రెస్ పార్టీ పెద్దల సహకారంతో తాజా మాజీ ఉప సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

## మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం



**మునుగోడు,మేజర్ న్యూస్:** మండలంలోని కల్వకుంట్ల గ్రామ పరిధి వెంకటేశ్వర్ల గూడెంనకు చెందిన బండారు చంద్రయ్య శనివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం,బిఆర్ఎస్ నాయకులు బండారు చంద్రయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం బిఆర్ఎస్ మండల నాయకులు మాదరబోయిన పరమేష్ యాదవ్ తన వంతుగా రూ.5000/ రూపాయల ఆర్థిక సాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల గ్రామ సర్పంచ్ లక్ష్మమ్మ ఎల్లయ్య పాల్గొన్నారు.

## పారుపల్లి సర్పంచ్ గా గెలుపొందిన దయ్యాల మాధవి శ్రీనివాస్

**ఆత్మకూర్ (ఎం), మేజర్ న్యూస్:**



మండల పరిధిలోని పారుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ గా గెలుపొందిన దయ్యాల మాధవి శ్రీనివాస్ నా గెలుపుకు సహకరించిన గ్రామ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళల కృషి చేస్తానని అన్నారు గ్రామ ప్రజలు ఈ అవకాశం ఇచ్చినందుకు నిస్వార్ధంగా సేవ చేస్తానని స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో నిధులు తీసుకువచ్చి గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు

## ఉప సర్పంచులు వీరే

**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని 29 గ్రామ పంచాయతీలలో ఎన్నికలు జరగక ఉప సర్పంచ్ అభ్యర్థులుగా వివరాలు ఇలా ఉన్నాయి. అక్కినపల్లి మిడిదొడ్డి లక్ష్మమ్మ, అమ్మనబోలు దండ సునీత, ఏపీ లింగోటం కొరివి శంకర్, ఔరవాణి శివరాత్రి వెంకన్న, బాజకుంట గద్దపాటి సౌందర్య, బెండల పహాడ్ బొబ్బల జానీ, బ్రాహ్మణ వెల్లంల నల్లబోతు సత్తయ్య, చెరువుగట్టు ఆమనగంటి జలంధర్ రెడ్డి, చిన్న నారాయణపురం ఊదరి లింగస్వామి, చిన్న తుమ్మల గూడెం కొంతల శ్వేత, చిప్పలపల్లి పనస ధనుంజయ, గోపలాయపల్లి ఏరుగళ్ల మ మత, జువ్వి గూడెం చొప్పరి సుకన్య, కొండపాకనిగూడెం మేకవెంకట్ రెడ్డి, మాధవ ఎడవెల్లి పైళ్ళ శ్రీనివాస్ రెడ్డి, నక్కలపల్లి డెంకల మల్లమ్మ, నెమ్మాని వంగాలఅనూష, పల్లెపాడు గంగుల దిలీప్ రెడ్డి, పోతినేని పల్లి -ఆది మల్ల లక్ష్మి, షాపల్లి గోలి సాగర్ రెడ్డి, తిరుమలగిరిబోడ స్వప్న, తొం డ్లాయి ఎలుకకవిత, ఎల్లారెడ్డిగూడెం వడ్డే అంజమ్మ, ఏనుగులదొరి పులిజాల స్రవంతి ఉప సర్పంచ్లుగా ఎన్నికయ్యారు. నార్కట్ పల్లి ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడింది.

## విశ్వ విద్యాలయాల్లో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి




నార్కట్ పల్లి, మేజర్ న్యూస్: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహాత్మా గాంధీ యూనివర్సిటీ మహాసభ కర్రెం రవి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది .ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు దామెర కిరణ్ నల్లగొండ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ యూనివర్సిటీలో గాని రాష్ట్రం వ్యాప్తంగా యూనివర్సిటీ లో విద్యార్థి సంఘాల ఎలక్షన్స్ నిర్వహించాలి అన్నారు .అలాగే మహాత్మ గాంధీ విశ్వవిద్యాలయంకి 1000 కోట్లు బడ్జెట్లో కేటాయించాలి అలాగే యూనివర్సిటీలో ఉన్న సెల్ ఫైనాన్స్ కోర్సులు రెగ్యులర్ చేయాలి విద్యార్థి సమస్యల గురించి ఇలా అనేక సమస్యలు హాస్టలు కాలేజీలు సమస్యల గురించి ఎస్ఎఫ్ఐ ముందుంటుందని మాట్లాడడం జరిగింది . ప్రభుత్వం చేతుల్లో ప్రవేట్కిరణ ఉందా లేదా ప్రవేట్ కంపెనీలు చేతుల్లో ప్రభుత్వం ఉందా అనే అంశం గురించి చెప్పడం జరిగింది,యూనివర్సిటీలో బాగుపడాలంటే ఉస్మానియాకి వెయ్యి కోట్లు బడ్జెట్ కేటాయించినట్లు ఈ మహాత్మా గాంధీ కూడా 1000 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విన్నపించారు. ఎస్ఎఫ్ఐ నాటి నుండి నేటి వరకు ఎలా ఉందో వివరించడం జరిగింది, విద్యార్థులు నైపుణ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి , ఎస్ఎఫ్ఐ నాయకులు ఈ సమాజంలో పేద విద్యార్థుల కోసం న్యాయం కోసం ధర్మం కోసం పోరాడుతారు యూనివర్సిటీ సమస్యల, ఇలా అనేక విద్య సమస్యలు ఆ సమస్యలను ఎలా నెరవేర్చాలి అనే అంశంపై గురించి అని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ నెంబర్ నవదీప్, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కమిటీ మెంబర్స్ అఖిల్, మధు , వినోద్, అశోక్, సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను గెలిపించినందుకు కృతజ్ఞతలు



బొమ్మలరామారం, మేజర్ న్యూస్ : మండలంలో జరిగిన సర్పంచుల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ని గెలిపించినకు బిఆర్ఎస్ మండల పార్టీ మండల అధ్యక్షులు పొలగౌని వెంకటేష్ గౌడ్ మండల పార్టీ తరపున మండల ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో అత్యధిక సంఖ్యలో సర్పంచులు 16 స్థానాల పై చిలుకు గెలుపొందా రని తెలిపారు. కాంగ్రెస్ ఇచ్చిన వాగానాలు నెరవేర్చడంలో విఫలంఅయ్యిందని అన్నారు. రానున్నది తమ ప్రభుత్వమేనన్నారు. ఈ కార్యక్రమం లో పిఎసిఎస్ చైర్మన్ గూదే బాల నరసయ్య, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, బుడమ వెంకటేష్, కట్ట శ్రీకాంత్ గౌడ్, కొండోజు ఆంజనేయులు పాచ్య నాయక్, బొమ్మలరామారం మాజీ ఉపసర్పంచ్ జూపల్లి భరత్, మాణిక్ రాజ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించాలి

## సిబ్బందికి సూచనలు చేసిన ఎస్పి నరసింహ



**పెన్ పహాడ్, మేజర్ న్యూస్ః** రెండవ విడత గ్రామపంచాయితీ ఎన్నికల విధులకు సంభందించి పెనపహడ్ మండలలో విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందితో మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రత్యేక సమావేశం శనివారం నిర్వహించారు. . ఈ సమావేశానికి జిల్లా ఎస్పి నరసింహ హాజరై సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. సిబ్బంది అంత ఒకే జట్టుగా పని చేయాలి ఇతర శాఖలతో, ఎన్నికల నిర్వహణ అధికారులతో సమన్వయంతో ఉండాలి అని సిబ్బందికి సూచించారు. స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ సిబ్బంది అప్రమత్తంగా ఉండి పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సహాయ సహకారాలు అందించాలని కోరారు, సంఘటనలపై వేగంగా స్పందించాలని సూచించారు. పారదర్శకంగా ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి అని ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగడం అత్యంత ముఖ్యమని, అందుకు ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను నిబద్ధతతో నిర్వర్తించాలి అని కోరారు. ఎన్నికల సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమగ్ర సమన్వయం అవసరమని ఆయన పేర్కొన్నారు. విధులు పూర్తయ్యే వరకు కేటాయించిన విధులు, ప్రాంతాలు వదలవద్దు అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లను క్రమపద్దతిలో ఉంచాలి, అనుమతిలేని వ్యక్తులను ఓటరు కానీ వారిని పరిసరాల్లోకి రానివ్వోద్దు, 100 మీటర్ల పరిధిలో ఆంక్షలు పటిష్టంగా అమలు చేయాలి అన్నారు. ఓటర్లు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తులు ఏమనా వెంట తెస్తున్నారా అనేదానిపై నిఘా ఉంచాలి అన్నారు. లెక్కింపు ప్రక్రియ సమయంలో అప్రమత్తంగా ఉండి వార్డు ల వారీగా అభ్యర్థులను లెక్కింపు కేంద్రం నుండి కొద్ది దూరం కుర్చోబెట్టాలి, లెక్కింపు జరిగే వార్డుల అభ్యర్థులను సర్పంచ్ అభ్యర్థులను, అనుమతి కలిగిన ఏజెంట్లను మాత్రమే అనుమతించాలి, ఎన్నికల అధికారి సూచనలు పాటించాలి.- ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి1500 మంది సిబ్బందితో రెండవ విడత ఎన్నికలకు ఐదు అంచెల పోలీస్ భద్రత ఏర్పాటు చేశాం .విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచాకు, డీజే లకు అనుమతి లేదన్నారు. .సూర్యాపేట జిల్లాలో రెండవ విడతలో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్న చివ్వేంల, పెనపహడ్, మోతే, మునగాల, నడిగూడెం, అనంతగిరి, కోదాడ, చిలుకూరు అత్యంత నిఘా ఉంచాం అని ఎస్పి తెలిపారు. ఓటర్లు కాని వారు ఈ ఎనిమిది మండలాల్లో ఉండకూడదు అని కోరారు. అపోహలు స ృష్టించకుండా, తప్పుడు సమాచారం ప్రచారం చేయకుండా ఉండాలి, సోషల్ మీడియాపై జిల్లా పోలీస్ శాఖ నిశిత పరిశీలన ఉన్నది, ఎవరైనా ఎన్నికల విధానానికి అటంకం కలిగించేలా ప్రవర్తించిన తప్పుడు సమాచారం ప్రచారం చేసిన అలాంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగ ుతుందన్నారు. 1500 మంది పోలీస్ సిబ్బందితో ఎన్నికలకు ఐదు అంచల పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని అన్నారు, పోలింగ్ బూతుల వద్ద, పోలింగ్ లొకేషన్ ల వద్ద, 100 మీటర్ల పరిధి, 200 మీటర్ల పరిధిలో, స్ట్రైకింగ్ ఫోర్సు, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్, ఎన్నికల నియమావళి అమలు టీమ్స్, రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారు అన్నారు. గుర్తించిన సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో ఆన్లైన్ వెబ్ కాస్టింగ్ ఉంటుంది ఆన్లైన్ ద్వారా ఈ కేంద్రాలలో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది అన్నారు. సీసీ కెమెరాలు, కెమెరాలతో ఎన్నికలను క్షుణ?ంగా పరిశీలించడం జరుగుతుంది అన్నారు.అదనపు ఎస్పీలు - 2, డిఎస్పీ లు - 8, ఇన్స్పెక్టర్ లు - 15 , సబ్ ఇన్స్పెక్టర్ లు - 50, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ లు, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్, హెూంగార్డు కలిపి 1500 మంది. - ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో, ప్రత్యేక బలగాలు, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్స్ విధుల్లో ఉంటారన్నారు. ఎస్పి వెంట అదనపు ఎస్పి జనార్ధన్ రెడ్డి, ఇన్స్పెక్టర్ లు రాజశేఖర్, రామారావు, స్థానిక ఎస్ఐ గోపికృష? విధులు నిర్వహణకు వచ్చిన సిబ్బంది ఉన్నారు.

## ఓట్ల డబ్బులు ఇవ్వాలని సర్పంచ్ అభ్యర్థి నిరసన



**నార్కట్ పల్లి, మేజర్ న్యూస్:** నల్లగొండ జిల్లా నార్కట్ పల్లి మండలం ఔరవాణి సర్పంచ్ ఎన్నికల్లో ఓటమిపాలైన బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కల్లూరి బాలరాజు వింత చర్యకు పాల్పడ్డారు. ఆయన తన భార్యతో కలిసి దేవుని ఫోటో, పురుగుల మందు డబ్బా పట్టుకొని ప్రతి ఇంటి ఇంటికి వెళ్లారు. ఎన్నికల్లో బాలరాజు భారీ ఓట్లతో ఓడిపోవడంతో ఓట్ల కోసం తాను ఇచ్చిన డబ్బులు తిరిగి ఇవ్వాలని ఓటర్లను డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన నల్గొండ జిల్లాలో చర్చనీయమైనది.

## ఘనంగా నాగిళ్ల యాదయ్య వర్ధంతి



**చిట్యాల,మేజర్ న్యూస్ః** శివనేనిగూడెం గ్రామ సర్పంచ్ నాగిళ్ళ యాదయ్య చిన్న తనం నుండి కమ్యూనిస్టు కార్యకర్తగా ఎదిగారని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ అన్నారు. కా, యాదయ్య వర్ధంతి సందరరేగా శివనేనిగూడెం లో శనివారం నాడు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ప్రజా నాట్య మండలి కళాకారుడిగా గుర్తింపు పొందిన యాదయ్య సేవలు మరువలేనివి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బొబ్బిలి సుధాకర్ రెడ్డి, ఐతరాజు యాదయ్య,జిట్ట స్వామి, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాలమాకుల అర్జున్, గుండాల యాదయ్య,చొప్పరి లింగయ్య, పోతులూరి, అండాలు తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు గ్రామాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తా



**మునుగోడు,మేజర్ న్యూస్:** మునుగోడు మేజర్ గ్రామాభివ ృద్ధికి తన సంపూర? సహకారం అందిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భరోసా ఇచ్చారు.శనివారం కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర అధికారి ప్రతినిధి నారబోయిన రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో మునుగోడు మేజర్ గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా ఎన్నికైనపాలకూరి రమాదేవి భర్త పాలకూరి నర్సింహ గౌడ్ లు హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే నూతన సర్పంచిగా ఎన్నికైన పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్ దంపతులకు హ ృదయ పూర్వకంగా అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మునుగోడు మేజర్ గ్రామపంచాయతీకి సరిపడా నిధులను మంజూరు చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, అరబిందో రియాలిటీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస రావు, శ్రీరామోజు వెంకటేశ్వర్లు, బండారు మల్లేశం, నాంచారయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలి



**బీబీనగర్,మేజర్ న్యూస్:** నేడు జరగన ున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు వేసే ముందు ప్రజలు ఆలోచించి నిర?యం తీసుకుని అభివ ృద్ధి చేసే అభ్యర్థులకు ఓటు వేయాలని మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత పింగల్ రెడ్డి అన్నారు.శనివారం విలేకరులతో మాట్ాల్లడుతూ ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధికి పాటుపడే నాయకులని ఎన్ను కోవాలని వారు సూచించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యువ నాయకుడు పంజాల శ్రీనివాస్ గౌడ్ సర్పంచిగా గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి బీబీనగర్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివ ృద్ధి చేసుకోవడానికి ప్రత్యేక నిధులను మంజూరు చేసుకునే అవకాశం ఉంటుందని గ్రామ ప్రజలు ఆలోచించి ఫుట్ బాల్ గుర్తుపై ఓటు వేసి పంజాల శ్రీనివాస్ గౌడ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు.

## గ్రామానికి సేవ చేసే అవకాశాన్ని ఇవ్వండి



**బీబీనగర్,మేజర్,న్యూస్:** ప్రజలు తనను సర్పంచిగా గెలిపించి రుద్రవెల్లి గ్రామానికి సేవ చేసే అవకాశం కల్పించాలని సర్పంచ్ అభ్యర్థి సుర్వి సరళ మురళీధర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా శనివారం విలేకరులతో మాట్లాడుతూ ప్రతి నిత్యం గ్రామంలో ప్రజలకు అందు బాటులో ఉంటూ ప్రజా సమస్యల ను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి క ృషి చేస్తానని ఒక్కసారి ప్రజలు దీవించి తనను గెలిపించాలని ఆమె కోరారు.

## సర్పంచ్, వార్డు సభ్యులకు ఘన సన్మానం..



నూతనకల్, మేజర్ న్యూస్ః మండల పరిధిలోని వెంకేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచ్, వార్డ్ సభ్యులను గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సైరెడ్డి వెంకట్ రెడ్డి శాలువాలను కప్పి ఘనంగా సన్మానించి విజయోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సన్మాన కార్యక్రమంలో సర్పంచ్ ఇమ్మడి జయకుమార్,ఉప సర్పంచ్ పాల్వాయి నాగేశ్,వార్డు సభ్యులు పవన్ రెడ్డి,రాములు, పిచ్చయ్య,శ్రీధర్,సతీష్,మహేష్, సౌందర్య,కళమ్మ,కవిత పాల్గొన్నారు.

## మంచివారికి ఓటు వేయండి..



**గరిడేపల్లి, మేజర్ న్యూస్ః** గరిడేపల్లి మండల ప్రజలకు ప్రజా గాయకుడు కళాకారుడు బాదే నరసయ్య శనివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో మంచి వాళ్లకు ఓటు వేయండి వేయకపోతే అభివ ృద్ధి కుంటుపడుతుంది. గ్రామాల్లో సమస్యలన్నీ తెలుసుకొని పరిష్కరించే విద్యావంతులకే వేయాలన్నారు. గ్రామాల్లో రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించే వారికి మెరుగైన విద్యకోసం స్కూళ్లు, కాలేజీలు, హాస్టల్ వసతి కోసం కృషి చేసేవారికి ఓటు వేయాలన్నరు. ఉరకుంటలో ఓ సైట్ స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేయాలి పేదలకు ఇళ్ల స్థలాల కోసం, కీత వారి గూడెం మండలం కోసం క ృషి చేయాలి. గ్రామంలోని అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి సమస్యలు చర్చించి పరిష్కరించాలి రాగద్వేషాలకు కుల మతాలకు తావివ్వకుండా సెక్యులిరిజం వైపు ఉన్న మంచి మనిషికి ఓటు వేయాలని నా మనవి అన్నారు.